# GOVERNMENT OF KARNATAKA
# KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD

6TH CROSS, MALLESHWARAM, BENGALURU – 560 003

## *2025 -26 II PUC MODEL QUESTION PAPER -1*

**SUBJECT : *తెలుగు*** **MAXIMUM MARKS : 80**

**TIME: 03 HOURS** **NUMBER OF QUESTIONS:46**

**<u>సూచన :</u> ఎ విభాగంలో మొదట వ్రాసిన జవాబును మాత్రమే పరిగణనలోకి తీసుకోనబడును .**

## <u>విభాగము.ఎ</u>

**I.A.ఈ క్రింది ప్రశ్నలకు సరియైన జవాబును ఎన్నుకొని రాయండి.** **10x1=10**

1.ప్రవరుడు పాఠ్యభాగ రచయిత ఎవరు?

ఎ.తిక్కన బి.ఎఱ్ఱన సి.మల్లసాని పెద్దన డి.నన్నయ

2. లక్ష్మణుడు సీతను ఏ నదీ తీరాన వదిలిపెట్టాడు?

ఎ.కృష్ణ బి.యమున సి.గోదావరి డి.గంగా

3. పిల్లలమర్రి పినవీరభద్రుడు ఏ కాలము వాడు?

ఎ.14 వ శాతబ్దము బి.15 వ శతాబ్దము సి.21 వ శతాబ్దము డి.20 వశతాబ్దము

4. "ఎరుకత" పాఠ్యభాగ కవయిత్రి ఎవరు?

ఎ. మొల్ల బి. తరిగొండ వెంగమాంబ సి.విజయలక్ష్మి డి.వెంకటలక్ష్మి

5.నందనులు అనగా ఎవరు?

ఎ. కుమార్తెలు బి.తాతలు సి.కుమారులు డి.తండ్రులు

6. పోతన ప్రశంస పాఠ్యభాగము ఎందునుండి గ్రహింపబడింది ?

ఎ.ఖండికలు బి.భాగవతం సి.రామాయణ కల్పవృక్షం డి.రామాయణం



Visit CollegeDekho

7. మూడు చేపలు ఎక్కడ ఉండేవి?

ఎ.నది బి.సముద్రం సి.బావి డి.మడుగు

8. సంస్కృతమున "రఘువంశము"ఎవరు రచించారు?

ఎ.కనకదాసు బి.కాళిదాసు సి.వ్యాసుడు డి.రామదాసు

9.. భీముడు కీచకుని చంపుటకు ఏ వేషమును ధరించెను?

ఎ. సైరంధ్రి బి.రాముడు సి.కృష్ణుడు డి.బ్రాహ్మణుడు

10. భారతదేశము నందలి అతిపెద్ద రాష్ట్రాలలో కర్ణాటకకు గల స్థానం ఏది

ఎ.4 వ బి.6వ సి.5 వ డి.7వ

B.**ఈ క్రింది పదముల ఆధారముగా ఖాళీలను పూరించుము** **5X1=5**

**( అరటిపండు, నవంబరు, డా.రావూరిభరద్వాజ, జనవరి,కనకదాసు, చైత్ర శుద్ధ పాడ్యమి )**

**11**. చీమ తల్లి విశ్వాసము పాఠ్యభాగ రచయిత ______________________

12.కనకదాసుకనకదాసు జయంతి ________________నెలలో జరుగును.

13. "మోహన తరంగిణి" కర్త__________________.

14. ఉగాది __________________నాడు వస్తుంది.

15. పండ్లలో రాజైన పండు __________________

**C.16.ఈ క్రింది వ్యతిరేక పదములను జతపరిచి రాయండి** **5X1=5**

| | |
|---|---|
| ఎ)మేధావి | i.తరుగు |
| బి) సహజం | ii. అనావశ్యకం |
| సి) పెరుగు | iii.మూర్ఖుడు |
| డి) ఆరోగ్యం | iv.అసహజం |
| ఇ)అవశ్యకం | v.కృత్రిమం |
| | vi. అనారోగ్యం |

## విభాగము -బి

**II. (అ)ఈ క్రింది పదములలో రెండింటిని విడదీసి సంధి పేరు సూత్రంను రాయండి.** **2X2=4**

17.మండలాధిపతి

18. చంద్రోదయం

19. అత్యంతము

20.మన్మందిరము



Visit CollegeDekho

**ఆ) ఈ క్రింది వానిలో <u>రెండింటికి</u> సామెతలను వివరించండి.** 2X2=4

21.దూరపు కొండలు నునుపు.

22.అణువు గానిచోట అధికుల మనరాదు

23.కోటి విద్యలు కూటి కొరకే.

24.దిక్కు లేనివారికి దేవుడే దిక్కు.

## <u>విభాగము -సి</u>

**III. అ)ఈ క్రింది వానిలో నీ <u>రెండింటికి</u> సందర్భసహిత వాక్యాలు రాయండి** **2X3=6**

25 మా అయ్య సుడీ యని యప్పగించు .

26. పగటికిని రాత్రికిని నడుమనున్న సంధ్య వలె .

27. వారికి కావలసినవన్నీ వారి చుట్టుతా ఉంటాయి.

28. చైత్రమాసి మహాబాహు పుణ్యాయా

**ఆ) ఈ క్రింది పద్యములలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించండి.** 1X3=3

29 శరణం సచ్చినం దగ.............................................. గొంకువోయెడున్.

30. ఆ పురి బాయకుండు ............................................. తనూ విలాసుడై.

**ఇ) ఈ క్రింది పద్యములలో** ఒకదానికి భా**వమును రాయండి** 1X3=3

31. ఎనుబది ఏండ్లు నెత్తిపై నెక్కినదానను , గాలి చేతులున్
మనసుకు వచ్చినట్లు పెరమానసి లేక కదల్పజాల, నా
తనయులు మాతృభక్తికి నిదానములైనను నేటిదాక, ర
క్షణ మొనరించి రింకెటులు కాలము తీరెడినో నరేశ్వర !

32.కేదరేచు భజించితిన్ శిరమునన్ గీలించితిన్ హింగుళా
పాదం బోరుహముల్ ప్రయాగ నిలయుం బద్మాక్షు సేవించితిన్
యదో నాథసుతా కళత్రు బదరీ నారాయణుం గంటి నీ
యా దేశంబననేల? చూచితి సమస్తావకాశంబులన్.

## <u>విభాగము-డి</u>

**IV. ఈ క్రింది పద్య పాదమును గనవిభజన చేసి,యతిని గుర్తించి ఏ పద్య పాదమో రాయండి 1**X4=4

33. నడిగి యోజన పరిమాణ మరయు నరసి

**V. ఈ క్రింది వాక్యము లోని అలంకారాన్ని వివరించండి.** **1 X4=4**

34. దేనువ్వును భాయజాలని వత్సంబును బోలి



Visit CollegeDekho

**VI.ఈ ఈ కింది ప్రశ్నలలోని మూడింటికి సమాధానములు రాయండి. 3X4=12**

35. పావురం తన ప్రియురాలికై ఎట్లు వగచెను?

36. ఎఱుకత ఏమని ఎఱుక చెప్పింది?

37.ఆనందమయం ఈ జగతి హృదయం ఎట్లు?

38.దీర్ఘసూత్రుడు అంతం చెందిన విదమెట్టిది?

39.బెంగళూరులోని దర్శనీయ ప్రదేశము లేవి?

40.సర్ సి.వి.రామన్ బాల్యం - విద్యాభ్యాసం గూర్చి రాయండి.

## విభాగము - ఇ

**VII దీనిని సంక్షిప్తీకరించండి** 1X5=5

41. అజంతా చిత్రాలలో అధికభాగం జాతకతలే. సిద్ధార్థుడుగా జన్మించడానికి పూర్వం గౌతమ బుద్ధుడు కొన్ని వందల జన్మలెత్తినాడని బౌద్ధమతస్తుల నమ్మకం. పూర్వజన్మలలో బుద్ధుని జీవిత చరిత్రలే జాతక కథలు .ఉత్తమ మానవ జన్మలనే కాకుండా పక్షిరాజుగా, గజేంద్రుడుగా, ఎన్నెన్నో జన్మలను, ఆయన ఎత్తినట్లు జాతక కథలు పేర్కొంటున్నాయి. ఈ వివిధ జన్మలలో కొన్నింటికి సంబంధించిన ఘట్టాలను అజంతా చిత్రాలలో చూడవచ్చు. అయితే అజంతా చిత్రాలన్నీ జాతకతలే కావు. జాతకతలతో ఎట్టి సంబంధము లేనివి ఎన్నో ఉన్నాయి. ఇంతే కాదు వెలితిగా కాస్త చోటు కనబడితే చాలు,ఏ ఆకునో, ఏ రెమ్మనో, ఏ పువ్వునో చిత్రించి వేశారు. అది ఇది కాకపోతే, ఆ కళ తపస్సులు తమ కుంచతో ఇటొక గీతను అటొక గీతను గీయడం ద్వారానే సౌందర్య సృష్టి చేశారు.

జవాబు.........................................................

**VIII. దీనిని తెలుగునకు అనువదించండి. 1X5=5**

42. Character is the greatest wealth. A pure incorruptable citizen is a greatest asset of our nation. Therefore good character is to be give top priority. Value apan this depends our Nation's welfare and it's future stability.

**IX ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి సమాధానం రాయండి 1X5=5**

43. ఎవరు దొంగ `నాటికలో చౌదరి పాత్ర గురించి రాయండి.

44.మునసబు చేసిన ఫిర్యాదులను గురించి రాయండి.

**X. ఈ క్రింది వానిలో ఒకదాన్ని గూర్చి వ్యాసం రాయండి. 1X5=5**

45.. ప్రపంచ శాంతి

46. విద్యార్థులకు రాజకీయాలు అవసరమా.

*********************



Visit CollegeDekho

Visit CollegeDekho